ANDHRA BHOOMI Phone: Editorial — 74683 Office — 72244
SECUNDERABAD ANDHRA PRADESH

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * *

ఆంధ్రభూమి చందా రేట్లు

	నెలకు	రెండు నెలలకు	మూడు నెలలకు
	రూపాయలు	రూపాయలు	రూపాయలు
సంవత్సరానికి	40-00	44-00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	—	—

వివరాలకు
మేనేజర్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం ప్ర)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

వస్త్రములలో నాణ్యతకు
బెర్లిన్ స్టోర్స్, బెర్లిన్ స్టోర్స్,
దాపరి, పిల్లలదుస్తులు, మరియు అన్నిరకాల దుస్తులకు
Ashok DRESSES
సుల్తాన్ బజార్, హైదరాబాద్-1
ఫోన్ నెం: 43077
(A.A.)

సంపుటి 7 : సంచిక 188 ★ సికిందరాబాద్ 12-4-1967 బుధవారం ★ 4 పేజీలు : 10 పైసలు

అవసరమైతే రాష్ట్రాలే సమకూర్చుకోవాలని కేంద్రం స్పష్టీకరణ

ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రుల సమావేశం చర్చలపై ఉప ప్రధాని మొరార్జీ ప్రకటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 11 (యు ఎన్ ఐ)

రాష్ట్ర ప్రభుత్వాలకు తమ సిబ్బంది కరవు భత్యం హెచ్చింపునకై నా అభివృద్ధి పథకాలను త్వరితగతిని అమలు చేయడానికై నా ఇతోధికంగా నిధులు కావలసివస్తే ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వాలే స్వయంగా సమకూర్చుకోవలసి ఉంటుంది

రెండు రోజులుగా ఇక్కడి ముఖ్యమంత్రులు, రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశంలో జరిగిన చర్చలలో వివరాలు తెలిసిన పార్లమెంటు సభ్యులతో ఆదివారం మొరార్జీ దేశాయి మాట్లాడారు.

నేటి సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి ప్రతిపాదిత నిధులతో ఈ సమావేశం నిర్ణయాలను గురించి వివరిస్తూ తాము పరస్పరం ఒకరి అభిప్రాయాలను మరొకరు అర్థంచేసుకోగలిగామని చెప్పారు.

సిబ్బంది కరవుభత్యం పెంచడానికై రాష్ట్రాలకు ఆర్థిక సహాయం గురించి ఒక నిర్ణయం, అదికూడ సమావేశానికి మొదటి ప్రధాన అంశం. ఆర్థిక సహాయం ఎవరు ఎంత ఇవ్వాలి, ఎలా ఇవ్వాలి అనే విషయం మీద మొదట్లో ఉన్నప్పటికీ ఈ మొత్తాన్ని పరిపాలనా సంస్కరణల అమలుకు అదనంగా కేటాయించడం అనేదానికి మరొకవైపు ఎలా సమకూర్చగలరు?" అని మొరార్జీ అన్నారు

"ధరల పెరుగుదలను అరికట్టడానికి ఏవిధ నిర్దిష్టమైన చర్యలను గురించి పరిశీలించారా?" అని ప్రశ్నించగా "ఇటువంటి విధానానికి వ్యతిరేకంగా ఇటువంటి చర్యలతో ఇటీవలి దినాలలో చర్చించామని శ్రీ మొరార్జీ చెప్పారు

"రాష్ట్రాలు తమ ప్రణాళిక పథకాలను త్యజించడానికి అవులుకుపోలని కోరుతూ ఉన్నాయి వారి కోర్కెలను మీ ఎదుట వివరించడానికి" అని ఒక విలేకరి ప్రశ్నించగా రాష్ట్రాలు తాము సమకూర్చుకోగల నిధులకు అనుగుణంగా తమ పథకాలు రూపొందించడానికి మొరార్జీ అన్నారు

ఆర్థికాంశాల విషయంలో పరిష్కారంకై ఎట్టి చర్చ అవసరమైనదని ఆయన చెప్పారు.

"అపురూపమైన భేటీ"

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఏప్రిల్ 11

ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం ఒక అపురూపమైన పాఠశాల అనదగిన సమావేశం కేవలం కేంద్ర రాష్ట్ర సంబంధాలకు సంబంధించిన సమస్యలు మాత్రమే కాదు. అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అభివర్ణించారు

అయన ఢిల్లీనుండి తిరిగి వచ్చిన పిదప ఈ రోజు పంజాబ్ సీఎం శ్రీ రామ్ కిషన్ మాట్లాడుతూ కనీవినీ ఎరుగని ఇటువంటి సమావేశం మరొకటి ఎలా సాధ్యమైనదో అర్థంకావడంలేదు అని అన్నారు

మొత్తానికి ఆయన ఇలా అన్నారు

"ఇటువంటి సమావేశాలు ఇకముందు కూడా జరగాలి. ఇవి ఫలప్రదమైనవి. ఇవి ఒక పాఠశాల వంటివి. ఇవి ఒక అపూర్వ సంఘటన. ఇవి ఒక అపూర్వ సంఘటన. ఇవి ఒక అపూర్వ సంఘటన

పంచాంగం

బుధవారం - ఏప్రిల్ 12

వ్యక్తి శ్రీ చాంద్రమాన ప్లవంగ నామ సంవత్సర చైత్ర శుక్ల విదియ ఉదయం గం. 8-50 నిం॥ల వరకు. తదుపరి తదియ తరణి సాయంత్రం గం 6-56 నిం॥ల వరకు. తర్వాత కృత్తిక నక్షత్రం లేదు.

దినమంతయు సర్వసాధారణముగా శుభము. ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ, స్త్రీకుశలవేషకూ, గృహప్రవేశమునకూ మార్పులకూ క్షౌరాలంకరణసంబంధ విషయములకూ, సంగీత నాట్య, చలన చిత్రరంగ సంబంధ విషయములకూ శుభము.

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ గృహములు భూములు కొనుగోలు చేయుటకూ స్త్రీకుశలవేషకూ, ప్రయాణములకూ ఉద్యోగప్రయత్నములకూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపారరంగం:- చెడిబిడంగారములు, మాచెలు నూనె గింజలు స్టాకులు షేర్లు ధర హెచ్చును. వ్రత్తి, జవసవార యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

బుధవారం, 12 ఏప్రిల్, 67

ఇష్టమొక్కటి జరిగెడు కృతి మరొకటి
ధరణి నెల్లర కీగతి తప్పదెపుడు
మనుజ బుద్ధికి స్వాతంత్ర్య మహిమ యున్న
సృష్టిలో నింత వ్యత్యాస మేల కలుగు

— పోనుగంటి

క్షేమకరంకాని పరిణామం

గత జనవరి ఎన్నికల తర్వాత దేశంలో ఒక కొత్త అధ్యాయం ప్రారంభమైనది. ప్రజా జీవితానికి సంబంధించిన ప్రతి అంశంలో ఏదో ఒక మార్పు గోచరిస్తున్నది. ఇలా వస్తున్న, వచ్చిన కొత్తదనాలన్నిటినీ కలిపి చూచినప్పుడు ఎంత ప్రజ్ఞావంతుడైన రాజకీయ పరిశీలకునికిగాని, ఆర్థిక పరిశీలకునికిగాని మనం ముందుకు వెడుతున్నామా వెనక్కిపోతున్నామా లేక అడ్డంగా వెడుతున్నామా తెలియకుండా ఉన్నది.

అయినా ముందుకు వెడుతున్నామని ఆశించడంతప్ప మనం చేయగలిగిందేమీలేదు కదా! ఈ గందరగోళ పరిస్థితినుండి ఏనాటికైనా మంచి ఫలితాలే వస్తాయని ఆశిద్దాము.

రాష్ట్రపతి ఎన్నిక వ్యవహారంలో సైతం ఇటువంటి పరిస్థితే తప్పలేదు. గతానికి ఇప్పటికీ మార్పు వచ్చినది. ఇదొక కొత్త అనుభవం అని ఎవరైనా అంటే అతని సనాతనుడని, అభివృద్ధి నిరోధకుడని నిందించవలసిన పని లేదు.

ఆ మహోన్నత పదవికైనా పోటీ తప్పుతుందేమోనని ఆశించాము. గతంలో మాత్రం పోటీ జరగలేదా అంటే జరిగింది. కాని అది కేవలం నామమాత్రపు పోటీయే. పండిత నెహ్రూ నాయకత్వంలో ఆ నాడు కాంగ్రెస్ పార్టీ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను ప్రథమ రాష్ట్రపతిగా గెలిపించినప్పుడు ఆ పార్టీకి తిరుగులేని బలం ఉండేది. అదీ గాకుండా డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు దేశంలో, విదేశాలలో కూడా అప్పటికే పేరు ప్రతిష్ఠలు ఉండేవి. డాక్టర్ రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఎన్నికైనప్పుడు కూడా అంతే. వారికి పోటీ అవేది ఉన్నప్పటికీ దాన్ని ఎవ్వరూ ఖాతరు చేయలేదు. వారి ఎన్నికను గురించి ఎవ్వరికీఎట్టి అనుమానాలు లేకుండేవి

ఇప్పుడు ఉన్న పరిస్థితి వేరు. కాంగ్రెసుబలం పెక్కుచోట్ల బాగా తగ్గిపోయినది. కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు ఒక అభ్యర్థిని అధికారికంగా పోటీకి పెడితే ప్రతిపక్ష పార్టీలు కలిసి మరో అభ్యర్థిని పోటీకి పెట్టాయి. ఇరువురూ ప్రతిభావంతులే ప్రస్తుత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్‌గారు కాంగ్రెస్ అభ్యర్థి. నిన్నటివరకు భారత ప్రధాన న్యాయమూర్తిగా ఉండి ఆ పదవికి రాజీనామా ఇచ్చిన శ్రీ కోకా సుబ్బారావుగారు ప్రతిపక్షాల అభ్యర్థి.

రాష్ట్రపతి పదవికి జరిగే ఎన్నికల తాలూకు వోట్లు జాబితాలో కాంగ్రెసుకు ఇప్పటికీ మెజారిటీ ఉన్నప్పటికీ పార్టీలో ఏకాభిప్రాయం లేనట్లు తోస్తున్నది.

కాని గమ్మత్తేమిటంటే ప్రధాన న్యాయమూర్తి శ్రీ సుబ్బారావుగారిని ప్రతిపక్షాలు రంగంలోకి దింపటానికి యత్నించడం, దానికి ఆయన అంగీకరించి పోటీకి సిద్ధపడటం.

ప్రధాన న్యాయమూర్తికి రాజకీయాలతో ఎటి సంబంధం లేదు. ఆయన వాటికి అతీతంగా ఉండాలి కూడా. తన పదవి మండి రిటైర్ అయిన తర్వాత లేదా రాజీనామా ఇచ్చిన తర్వాత దేశంలో ఏ రాజకీయ పదవికైనా పోటీచేసే హక్కు కాన్స్టిట్యూషన్‌కు కూడా లేకపోలేదు సుప్రీంకోర్టు. లేదా హైకోర్టు జడ్జీగా పనిచేసి పదవీ విరమణ చేసిన వ్యక్తులు పళ్ళీ న్యాయవాదులుగా ప్రాక్టీసు చేస్తున్న ఉదాహరణలు మనకెన్నో ఉన్నాయి.

కాని శ్రీ సుబ్బారావుగారు తీసుకున్న నిర్ణయం పేరు. ఇది సత్సాంప్రదాయమేనా? ఏమో! రిటైరైన జడ్జీలు రాజకీయ పదవులు కాంక్షించడం ఇంకా శైశవావస్థలోనే ఉన్న మన ప్రజాస్వామ్యానికి శుభసూచకమేనా? అంతా అగమ్యగోచరం

కనీసం రాష్ట్రపతి పదవికైనా పోటీలేకుండా చూస్తే బాగుండదా? ఇలా అంటున్నామంటే ఇప్పుడు పోటీ చేస్తున్న వారిని విమర్శించడం కాదు

దేశ రాజకీయ దృశ్యం అంతా గజిబిజిగా ఉన్నది వ్యక్తులమధ్య పోటీలు పట్టింపులకు ప్రాధాన్యంహెచ్చి ముఖ్య సమస్యలు వెనకబడినవి. దేశవ్యాప్తంగా ఎవ్వరికీ పట్టింపు లేదు ఎక్కడికక్కడ గూళ్ళుకట్టుకొని ఎవరి మంచికోసం వారు శాపత్రయపడుతున్నారు దేశ వ్యవహారాలను నిర్వహించవలసిన పద్ధతి ఇదికాదు ఈ పరిణామాన్ని అరికట్టడానికి అందరూ ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఏర్పడినది.

ఇండియాకు ఎలెక్ట్రిక్ స్విచ్‌గేర్ సరఫరా

లండన్ ఏప్రిల్ 11

టాటా కెమికల్స్ కంపెనీ తాలూకు మిఠాపూర్ కర్మాగారానికి అత్యవసరంగా కావలసిన ఎలెక్ట్రిక్ స్విచ్‌గేర్‌కు ఆర్డర్ అందినదనీ, తరువాత పనిమిదివారాలలో ఇంగ్లీషు ఎలెక్ట్రిక్ కంపెనీ సప్లయ్ చేసినది ఈ ఆర్డరు విలువ 30 వేల పౌండ్లు

కిటీవల జరిగిన అగ్నిప్రమాదంలో మిఠాపూర్ కర్మాగారంలోని విద్యుత్ స్విచ్‌గేర్ పనికిరాకుండా అయినది 19 పౌండ్ల 33 కెవి మూడెలలో మునిగేపద్ధతిలో పనిచేసే స్విచ్‌గేర్‌ను అత్యవసరంగా సరఫరాచేయవలసిరావడంగా లివర్‌పూల్‌లోని ఇంగ్లీషు ఎలెక్ట్రిక్ కంపెనీని టాటాకెమికల్స్ కంపెనీ జనవరిలో కోరినది మామూలుగా అయితే ఈ స్విచ్‌గేర్‌ను తయారుచేసి సరఫరా చేయడానికి 40 వారాలు పడుతుంది

కాని అవసరాన్ని బట్టి 12 వారాలలో సప్లయ్ చేయడానికి ఇంగ్లీషు ఎలెక్ట్రిక్ కంపెనీ అంగీకరించినది. అతరువాత యీ వ్యవధి ఎనిమిది వారాలకు తగ్గినది ఈ నెల 30న లోపాయికి బయలుదేరే "ఇండియన్ మర్చెంట్" నౌకలో యీ స్విచ్‌గేర్ విడిభాగాలు ఇండియాకు పంపి స్విచ్‌గేర్‌ను అమర్చి పనిచేయించడంలో సహాయపడే నిమిత్తం ఇంగ్లీషు ఎలెక్ట్రిక్ కంపెనీ ఇంజనీర్ శ్రీ పెవర్ జేబీస్ మిఠాపూర్‌కు వెళ్లినట్లు తెలిసినది.

భవిష్యత్ నగరాలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 11

ఒక శతాబ్దపు క్రితం ప్రపంచం అంతటిలోనూ సరి అయిన జన భాగాల నగరాలు అయిదు మాత్రమే వుండేవి ఈ అలాంటి నగరాలు వందకు పైగావున్నాయి. మరి రెండు వందల నగరాలు ఆవిర్భవించి అవుతున్నాయి

సోవియట్ దేశంలో నగర జనాభా పాలివా 80 లక్షలకు పైగా పెరుగుతున్నది

కొత్తనగరాలకు పథకాలు తయారు చేసేటప్పుడు సోవియట్ వాస్తుశిల్పులు జనాభాకు మంచి పనిపరిస్థితులను జీవన పరిస్థితులను కల్పించే విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు

సోవియట్ దేశనగర ప్లానింగ్ పద్ధతి వాళ్లు 250 000-300-000 జనాభా నగరాలకు ప్రథమస్థానం యిస్తున్నారు.

పూర్వపు అయిదంతస్థుల భవనాలు గాక చాలా యెత్తయిన భవనాలు మంచివని నగరవాస్తు శిల్పులు అభిప్రాయపడుతున్నారు. కొత్త గృహనిర్మాణ పనులు యిప్పుడు పనున్న కారణంగా యెత్తయిన భవనాలు భూకంపాలకు బాగా తట్టుకొనగలవు

కొత్తగానిర్మింపబడుతున్న లిపెట్స్క్ ప్రాజెక్టులు ఒకసారి చూచినట్లయితే భవిష్యత్ నగరాల పోకడలు యెలా గుంటాయో ఒకభాగం యేర్పడుతుంది

వాణిజ్యపంక్తులూనివాసప్రాంతాలూ యీ నగరంలో శాస్త్రీయమైన పద్ధతిలో యేర్పాటు చేయబడివున్నాయి 50-60 సంవత్సరాల క్రితం నగరం అభివృద్ధి చెందటానికి విలుగా యీ నగరం ప్లాను వేయబడింది

భవిష్యత్ నగరంలోని నివాసాపద్ధతి యిప్పటి నగరాల్లోకంటే వేగంగా వుంటుంది. ఈ నివాస పద్ధతి ఎక్స్‌ప్రెస్ బస్సులు, వేగంగా నడిపే ట్రాములు జనవాసకేంద్రాల్లో భూగర్భ రైల్వేలతోకూడి వుంటుంది భవిష్యత్ లిపెట్స్క్ నగరంలో యే వ్యక్తియైనా తాను నివసిస్తున్న ప్రాంతంనుండి పని చేస్తున్న ప్రాంతానికి 25 నిముషాలకంటే యెక్కువకాలం వ్యయం చేయనవసరం వుండదు.

నగరంలో క్రీడాకేంద్రాలు, వైద్య కేంద్రాలు విద్యాకేంద్రాలు మొదలైనవన్నీ వుంటాయి

ఈ నగరం 9-16 అంతస్థుల భవనాలతో ప్రధానంగా నిర్మింపబడుతుంది

అక్టోబర్‌లో గుంటూరు గెజిటీర్ విడుదల

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు ఏప్రిల్ 11

గుంటూరుజిల్లా గెజిటీర్ వ్రాయడం పూర్తయింది. బహుశా అక్టోబరు నాటికి అచ్చయి వెలువడగలదనీ ఇప్పటికే కడపజిల్లా గెజిటీర్ అచ్చయి సిద్ధంగా ఉన్నదనీ దాన్ని ఏప్రిల్ నెలలో రాష్ట్రముఖ్యమంత్రి అనుష్ఠానస్తారని జిల్లాల వారీగా గెజిటీర్ ముద్రణ సాగగలదనీ అజిల్లాకు ఇజిల్లా గెజిటీర్ చాలా సమగ్రంగా ఉండటమేగాక, నిర్వాణగ సుందరంగా గూడా ఉండటానికి దేవాలయాల మసీదుల చర్చిల ఇతర ముఖ్యమైన స్థలాల చారిత్రక ప్రదేశాల చిత్రాలు గూడా వానిలో చేర్చబడగలవనీ జిల్లా గెజిటీర్ రాష్ట్రపాఠకులకు తెలిపారు

వ్రతిశాఖ నివేదికలతో మమేకంచేస్తూ ఆయన పై విషయాలను తెలియజేశారు. ప్రతి గ్రంథ 18 అధ్యాయాలుగా విభజింపబడి ఉంటుందనీ ఒక్కొక్క అధ్యాయంలో అనేక విషయాలు చేరివున్నవనీ తెలియజేశారు ప్రస్తుతం ముద్రణఖర్చు 40% కేంద్ర ప్రభుత్వం భరిస్తుందనీ గ్రంథాలయాలకు విషయాలను సేకరించటానికి దానికొరకు రూపాయిన్నర కల్పించబడినదనీ ఇతర వివరాలకు 14 800/- మొత్తాన్ని పేరెట్టి యించడం జరిగిందనీ ఆయన తెలియజేశారు.

ఆయన ఇకనూ అనేక అంశాలను తెలియజేశారు.

ముజఫర్ పూర్ జిల్లాలో 35 మంది క్షుద్బాధకు ఆహుతి

యు. పి. ఆహారశాఖామంత్రి ప్రకటన

లక్నో ఏప్రిల్ 11 (పి.టి.ఐ)

అనావృష్టి గురియై ముజఫర్ పూర్ జిల్లాలో అధికసంఖ్యలో మంది యిప్పటికి ఆకలిచావుకు మరణించారని ఉత్తరప్రదేశ్ ఆహారశాఖా మంత్రి శ్రీ జార్జిఫర్ రాయ్ ప్రకటించారు

ముజఫర్ పూర్ జిల్లాలో అనావృష్టికి గురియై ప్రాంతాలలో పర్యటించి రాజధానికి తిరిగివచ్చిన తరువాత ఆయన పై విధంగా ప్రకటించారు

ఆకలితో అలమటించి మరణించిన 35 మందిని గురించిన సమాచారం అనధికారులు కొందరు ఈ వర్యటన సందర్భంలో తనకు తెలియజేసారని జార్జిఫర్ రాయ్ చెప్పారు నిజానిజాలను పరిశీలించడానికి ఈ సమాచారాన్ని తాను తిరిగి దిల్లీలో కమిషనర్‌కు అప్పగించానని ఆయన అన్నారు.

ముజఫర్ పూర్ జిల్లాలోని మొత్తం 16 పంచాయితీ సమితులలో 12 సమితులకు చెందిన ప్రాంతంలో "తీవ్ర మైన కరువు పరిస్థితి నెలకొన్నదనీ అన్నార్తుల చూసి హృదయం ద్రవిస్తున్నదని శ్రీ జార్జిఫర్ రాయ్ అన్నారు.

శింగాపురంలో 9 గుడిసెలు దగ్ధం

ఖమ్మం ఏప్రిల్ 11

హైదరాబాద్ జిల్లా ఖమ్మం సమితిలోని శింగాపురం గ్రామంలో ఈనెల 7వ తేదీ మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించి పారిజనులు నివసించే 9 గుడిసెలు దగ్ధమైనాయి

ప్రమాదం సంభవించినప్పుడు గుడిసెలలో ఎవ్వరూ లేరు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక గుడిసెలోనుండి మంటలు చెలరేగాయి. మంటలు వ్యాపించడంలో ఒకటి తర్వాత ఒకటి తొమ్మిది గుడిసెలు సర్వరామ ప్రీతి అయినవి

అగ్నిప్రమాదం సంభవించినప్పుడు గుడిసెలలో ఎవ్వరూ లేరు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక గుడిసెలోనుండి మంటలు చెలరేగాయి. మంటలు వ్యాపించడంలో ఒకటి తర్వాత ఒకటి తొమ్మిది గుడిసెలు సర్వరామ ప్రీతి అయినవి

అగ్నిప్రమాదం సంభవించినప్పుడు గుడిసెలలో ఎవ్వరూ లేరు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక గుడిసెలోనుండి మంటలు చెలరేగాయి. మంటలు వ్యాపించడంలో ఒకటి తర్వాత ఒకటి తొమ్మిది గుడిసెలు సర్వరామ ప్రీతి అయినవి

సినిమా కథల పోటీల ఫలితాలు

మద్రాసు మార్చి 11

చలనచిత్ర దర్శకుడు శ్రీ పిలమూచ వేని మధుసూదనరావు పోయిన ఉగాది నాడు ఆంధ్రప్రభుత్వం అయిన దర్శకత్వం వహించిన "అంతస్థులు" చిత్రానికి ప్రథమ బహుమతిని ఇస్తూ వారు 4000/- రూపాయలు నగదు పారితోషికం మంజూరు చేసినప్పుడు ఆ సొమ్మును చలనచిత్ర కళాసేవకే వినియోగించాలని సినిమా కథలపోటీని ఒక దానిని ప్రకటించారు నేటి పరిస్థితులదృష్ట్యా చలనచిత్ర నిర్మాణానికి ఉపయోగపడే ఉత్తమ స్వతంత్ర రచనకు 4000 రూపాయల బహుమానమిచ్చి ఆ కథ హక్కులను స్వీకరించదలిచారు.

బహుమతి నిర్ణయానుగుణంగా ఒకసినీ రచయిత, ఒక దర్శకుడు, ఒక నిర్మాత ఉండాలని శ్రీ ఆదుర్తి, శ్రీ చెంగయ్య శ్రీటి వి యస్ శాస్త్రిలతో కూడిన బహుమతి కమిటీ వారు నిర్ణయించారు. పోటీకి రెండు వందల పైగా కథలు వచ్చాయి వీటిలో చాలామట్టకు రచయితల ఉత్సాహాన్నే గాని సామర్థ్యాన్ని ప్రదర్శించవనీ, పరిశీలనార్హతలున్నవనీ ఆయన భావించిన పన్నెండు కథలను నిర్దేశితలు పరిశీలించారు. అయితే వాటిలో ఏ ఒక్కటీ వేడు చలనచిత్ర నిర్మాణానికి అనువుగా లేవని ఏకగ్రీవంగా నిర్ణయించారు. రెండే రెండు కథలు కళాదృష్ట్యాబాగున్నవని అభిప్రాయపడ్డారు.

ఈ పోటీలో ఏ ఒక్కటీ నేమ్మదిపరచించిన ఆశయాన్ని నెరవేర్చనందుకు చింతిస్తున్నానంటూ శ్రీ మధుసూదనరావు యీ పోటీలో పాల్గొన్న వారు చూపిన ఉత్సాహం, పడినశ్రమకు కనీసం లాంఛనప్రాయంగానైనా నిర్దేశితల నిర్ణయం మేరకు యీక్రింది రచనలకు హక్కుల ప్రదేయ లేకుండా పారితోషికాలు ఇస్తున్నామన్నారు.

శ్రీమతి సి ఆనందారామంగారు రచించిన "ఆత్మబలి"కి ప్రథమ బహుమతి వెయ్యిరూపాయలు.

శ్రీమతి మాగూరు శాంతాదేవి వ్రాసిన "రూపవతి"కి ద్వితీయ బహుమతి ఐదువందల రూపాయలు ఈనాలు ఇటీవలనే "జీవన సంగీతం" అనే పేరిట ఒకానొక పత్రికలో ప్రచురణపొందింది

ఇండియాకు విరాళంగా బానిత్వకం యంత్రాలు

లండన్ ఏప్రిల్ 11

ఇండియాలో నీటిపడి ఏర్పడిన పాత్రలకు పంపించే బానిత్వకం యంత్రాల నిర్మాణ పని హాలిఫాక్స్ టూల్ కంపెనీ లిమిటెడ్" అత్యధిక ప్రాముఖ్యమిచ్చి పని జరిపించుతున్నది

ఇదివరకు మెడ్రాస్ రాష్ట్రం నివరించి హాలిఫాక్స్ టూల్ కంపెనీ మామూలు రోజులలో కంటే ఎక్కువసేపు పనిచేసి యేర్పాటుచేసింది

ఇండియారు పంపించే నిమిత్తం పశ్చిమ రాజస్థాన్ సమితి తాలూకు శిక్షణ సహాయ నిధి అర్థరు చేసిన "హాలిఫాక్స్ గరీ బానిత్వకం యంత్రాలను ఇటీవల మాన్‌చెస్టర్ నుంచి విమానంలో ఇండియాకు పంపించారు ప్రపంచ యూరోపియన్ ఎయిర్వేస్ మాన్‌ఛెస్టర్ కార్పొరేషన్ వాణిజ్య మండలి రాయలీ కెనడా సమానిక సంస్థ ఈ పనిలో సహకరించినది

ఇండియాకు పంపే నిమిత్తం యీ యంత్రాలను "అస్త్రిఫామ్" కొన్నది ఈ యంత్రాలతో పనిచేసే పద్ధతి గురించిన సలహాలు ఇచ్చే నిమిత్తం హాలిఫాక్స్ కంపెనీ ప్రధాన ఇంజనీరు ఇండియాకు వెళ్లారు. మరికొంతమంది ఇంజనీర్లు త్వరలో ఇండియాకు వెళ్తారు

ఇండియాకు విరాళంగా బానిత్వకం యంత్రాలను ఆగస్టులో పంపించాలని హాలిఫాక్స్ టూల్ కంపెనీ సంకల్పించినది.

గుడివాడలో నూటికి నూరుపాళ్లు మున్సిపల్ పన్నుల వసూలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ ఏప్రిల్ 11

గత జనవరి నెలలో కృష్ణాజిల్లాలోని ప్రభుత్వ హాస్టళ్ళకు 31138 రూపాయల మొత్తాన్ని ప్రభుత్వసహాయంతో నిర్వహిస్తున్న హాస్టళ్ళకు బోర్డింగ్ గ్రాంటుగా 24921 రూపాయల మొత్తాన్ని వెచ్చించుటకు పెర్కొంటూ జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ ఎస్ దొరస్వామిరెడ్డి ఒక ప్రకటన చేసారు

నాన్ రెసిడెన్షియల్ స్కాలర్షిప్‌ల నిమిత్తం 5187 రూపాయలను మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు పెద్దాపురం కళాశాల వారికి యివ్వడానికి నిర్దేశించిన డబ్బును సకాలంలో చెల్లించడానికి 31 953 రూపాయల మొత్తాన్ని వెచ్చించినట్లున్నూ విజయవాడలోని దుస్తుల తయారీ శిక్షణ కేంద్రం నిర్వహణ కోసం 1950 రూపాయల మొత్తాన్ని మంజూరుచేసినట్లున్నూ శ్రీ దొరస్వామిరెడ్డి వివరించారు.

గన్నవరం పంచాయతీ సమితిలోని నున్న మానికొండాకీరపల్లి పిరవలి మొవ్వ సమితిలోని మాదేరు మంత్రిపాలెం కోడూరు మైలవరం సమితిలోని కిర్రాయపాలెం నూజెండ్ల అవనిగడ్డ పంచాయతీ సమితిలో పాలపాలెం మోటుమూడి కోడూరు అవనిగడ్డ ఉయ్యూరు సమితిలోని గండిగుంట బంటుమిల్లి సమితిలోని బుంటుమిల్లి గుడివాడ సమితిలోని ఎలకుదురు గ్రామ పంచాయతీలలో ఈసారి 1966-67 నూటికి నూరుపాళ్ళు పన్నుల వసూలు అయినట్లు కృష్ణాజిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ దొరస్వామిరెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. గుడివాడ మున్సిపాలిటీ ప్రాంతంలోకూడ నూటికినూరు పాళ్ళు పన్నుల వసూలైనట్లు ఆయన పేర్కొన్నారు.

గ్రంథావిష్కరణోత్సవం

గుడివాడ ఏప్రిల్ 11

భారత సమితి అధ్యక్షులు శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి స్మృతి అనే గ్రంథానికి ఆవిష్కరణోత్సవం జరిగింది శ్రీ వి వి నరసింహారావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ టీరుగంటి సుబ్బారావు దైవప్రార్థన చేశారు. అధ్యక్షులు స్మృతి గ్రంథాన్ని ఆవిష్కరించి శ్రీ గోపాలకృష్ణమూర్తి వేదాంతులలో ఒకరన్నారు

స్మృతి గ్రంథాన్ని కవులు గురించి శ్రీ కోగంటి రుక్మాంగదరావు ప్రసంగించారు శ్రీయుతులు కరెడ్ల నరసింహం తాడినాడ రామమోహనరావు గుళ్ళపల్లి రామబ్రహ్మం తుమ్మలపల్లి శివరావు వేమూరి రామకృష్ణయ్య మల్లవల్లి రామలింగశర్మ, నెమ్మాని వెంకటప్పయ్యశాస్త్రి, టీరుగంటి సుబ్బారావు యల్లంరాజు వెంకటరామయ్య శ్రీ గోపాలకృష్ణమూర్తి భాషాసేవను గురించి యుగ్గడించారు. శ్రీ దురామల్లిఖార్జునరావు వందన సమర్పణ చేశారు

చెరువులో మునిగి బాలుని దుర్మరణం

ఎల్లారెడ్డి ఏప్రిల్ 11

ఎల్లారెడ్డి హైస్కూలు విద్యార్థి అయిన జి సంగారెడ్డి అనే బాలుడు చెరువులో మునిగి మరణించాడు.

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న సంగారెడ్డి గత నెల 29వ తేదీవరకు పరీక్షలు అన్నిటికీ హాజరైనాడు. పరీక్షలు ముగిసిన తర్వాత స్నానం చేయడానికై పెద్ద చెరువుకు పోయాడని చెబుతున్నారు. ఆ బాలుడు చెరువులో ఈదుతూ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయినట్లు భావిస్తున్నారు.

మరునాడు (గత నెల 30వ తేదీ) చెరువులో శవం తేలినప్పుడు బాలుని మృతి గురించి ఎవ్వరికీ తెలియదు.

పోలీసులు పంచనామా జరిపిన అనంతరం బాలుని మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. కేసు దర్యాప్తు జరుగుతున్నది.

రాష్ట్రపతి పదవికి పోటీ తప్పనిసరి స్థితి

(1వ పేజీ తరువాయి)

సేసేలా చెప్పగలమని ప్రతిపక్షాల వారు తమ నిర్ణయం మార్చుకోవచ్చు" అని శ్రీ రామారావు అన్నారు.

డాక్టర్ జాకీర్ హుసేన్ ఎన్నిక కాకపోతే అని ప్రశ్నించగా:- "ఆయనను ఎన్నుకోవడం దేశానికి శ్రేయస్కరం కాకపోతే నేను విశ్వసిస్తున్నాను" అని ప్రధాన అన్నారు.

అన్నిపార్టీలు సమ్మతిస్తేనే అభిమానవర్ జగ్ పోటీ

కాంగ్రెసేతరులు అన్నిపార్టీలు తమ పట్ల సుముఖంగా ఉంటే తప్ప పోటీ చేయబోనని సహాయ అభిమానవర్ జగ్ మాస్కోలో నిన్న రాత్రి పి టి ఐ విలేకరులతో అన్నారు మధ్య ఆసియా రిపబ్లిక్‌లకు రాష్ట్రపతి అయిన తరువాత 19వ తేదీన మాస్కోకు బయలుదేరి వెళ్లారు

సహాయ అభిమానవర్ జగ్ సమ్మతి చెప్పిన తరువాత మరో అభ్యర్థిని నిర్ణయించగలమని దిల్లీలో ప్రతిపక్ష వారు నిన్న ప్రకటించారు

మసానీకి ప్రధాని లేఖలు

రాష్ట్రపతి పదవికి ఎన్నిక గురించి ప్రధాని ఇందిరాగాంధీ శ్రీ మసానీకి రెండు లేఖలు వ్రాసినట్లు తెలుస్తున్నది

ఏప్రిల్ 6 నాటి మసానీ లేఖకు సమాధానమిస్తూ కాంగ్రెస్ పార్టీకి ముందుగా తెలియచేసి ఆలోచించకుండా వ్యవహరించడం కాంగ్రెస్ ప్రతిష్ఠకు నాయకులకు తమ అభ్యర్థిపట్ల నమ్మకం లేదు అని భావించడం శోచనీయమని ప్రధాని అన్నారు అలా ప్రకటించడం ఎవరి చర్య అని ఏకాభిప్రాయ సాధనకు అడిమాధ్యక్షులు కామరాజ్ ఆమె లేఖలో పేర్కొన్నారు

ప్రధాని ఈ లేఖలో ఇంకా యీలా తెలిపారు:- ప్రధాన న్యాయమూర్తిని శ్రీ మసానీ కలుసుకోవడానికి ప్రతిపక్షాలు విశేషంగా ప్రచారం చేసాయి అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిని అది ఎలా తరలగలదో నాకు తెలియదు.

శ్రీ సుబ్బారావు అత్యున్నత పదవి నలంకరించారు అయనపట్ల కాంగ్రెస్ కు ఎంతో గౌరవం ఉన్నది ముందుగా సంప్రదించి ఆయన అభ్యర్థిత్వం గురించి కాంగ్రెస్ పార్టీ నిర్ణయం చేసి ఉండేది

అయినా ప్రస్తుతం ఉపరాష్ట్రపతి రాష్ట్రపతి పదవికి అన్నివిధాలా తగినవారని నేను భావిస్తున్నాను అయిన అతర్జాతీయంగా నేను ప్రకాశించిన వ్యక్తి

అతనికి సంబంధించి రాష్ట్రపతి పదవికి నిన్నగురించి చర్చించిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సర్వవిధాలా అర్హుడని తీర్మానించారు

శ్రీ మసానీ కన్నుమూతలు తమ నిర్ణయం పునరాలోచించుకోని జాకీర్ జాకీర్ హుసేన్‌ను బలపరచాలని ఆశిస్తున్నాను

మరిముగ్గురి నామినేషన్లు దాఖలు

ఎర్రగడ్డ ఏప్రిల్ 11

ఎర్రగడ్డ చెందిన శ్రీ కె వెంకటప్పయ్య జె సంగయ్య కె సుబ్బారావు శ్రీ ఎస్ ఆర్ ఎస్ హనుమంతరావు వారాకాచెట్టి స్వామిలు రాష్ట్రపతి పదవికి తమ నామినేషన్ దాఖలు చేశారు ఉపరాష్ట్రపతి పదవికి ఇతడు వడక. ఎవరు నామినేషన్ దాఖలుచేయలేదు

రాష్ట్రపతి పదవికి ఎన్నికలు జరగనున్నందున

ఏజంట్లు కావలెను

ప్రతి పట్టణంలోను నగరంలోను ప్రఖ్యాతిగాంచిన లెక్ మిట్రాన్స్టార అమ్మకమునకు 25శాతం కమీషన్ పైన ఏజంటు కావలెను సమూనా ట్రాన్సిస్టరుకు వ్రాయండి

MANAGER (E)
P. B. 1258, DELHI-6

1967-68 కి మీ అదృష్టం

మీ అదృష్టంలో ఏదయిన ఒక పూవు పేజీను పోస్టుకార్డు ద్వారా పంపియెడల పోస్టేజి అదనంగా రు. 1-20 పైసలకు 1967 మహాసంచికలో మీ పేరు ప్రకటించి తెలియజేయగలము మరియు వ్యాపారంలో లాభ నష్టములు నర్వితులో అభివృద్ధి, మార్పు, పుట్టుక, వివాహము నంతోషముల యుక్తంగా ఆత్మరక్షణకై దుష్టగ్రహములకు శాంతి మార్గము కూడా తెల్పగలము.

PT. DEVDUTT SHASTRI
Raj Jyotshi (ABS)
P.B. No. 86, JULLUNDUR CITY.

నేడే చూడండి!



విజయలక్ష్మి-అమీర్ పేట
రాధాకృష్ణ-మహబూబ్ నగర్
కృష్ణా-టాకీస్-నల్లగొండ
శశిమహల్-రాయచూర్
రామహనుమాన్-లోధన్.

4వ సంయుక్త వారం

ఎల్. వి. ఫిల్మ్స్

అనుపమ

• ధర్మేంద్ర షర్మిలాటాగూర్ శశికళ
దర్శకత్వం
హృషికేశ్ ముఖర్జీ
సంగీతం
హేమంత్ కుమార్

జమరుద్ - హైదరాబాద్
ప్యారడైజ్ - సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు 3-30 6-30 9-30
మరియు
సీట్ - బోరంగాబాద్
—అగస్త్య పిక్చర్స్ రిలీజ్

14.4.67 శుక్రవారం సా॥ 3 గంటలకు విడుదల
మామూలు ఆటలలో ఒకే వారం
రోజూ 3 ఆటలు 3.00, 6.30, 9.30
ఎ. పి. రిలీజ్ వారు
ఫూల్ ఔర్ పత్థర్
మీనాకుమారి ధర్మేంద్ర శశికళ
ఆషాటాకీస్-పాతబస్తీ హైదరాబాద్

రాజమండ్రి మునిసిపాలిటి,
రాజమండ్రి

టెండర్ నోటీస్

ఆర్ ఒ సి. నెం 7726/67 తేది 9-4-67

ప్రభుత్వోద్యోగ పనివారల ఉపయోగమునకు 67-68 సంవత్సరములో మొదటి రకం కొబ్బరినూనె 2192 400 లీటర్లు ముద్రలు సరఫరా చేయుటకు 22-4-67 సాయంత్రం 4.00 గంటలలోపు సీలు చేయబడిన టెండరు స్వీకరించి అదే రోజు సాయంత్రం 4.30కు దీనిని సంతకం చేసినవారి సమక్షాన తెరవబడును. ప్రతి టెండరుకు ప్రాథమిక డిపాజిట్ రు. 1,000/- మున్సిపల్ బ్రాంచిలో చెల్లించగలదు తిరిగి రశీదు చూపిన పిమ్మట రు: 4/- (నాలుగురూపాయలు) మున్సిపల్ బ్రాంచిలో చెల్లించి హెల్త్ ఆఫీసర్ కార్యాలయం నుండి టెండర్ ఫారం సేకరించగలరు పూర్తిచేసిన టెండర్ పేటికలో ఒకరోజు ముందుగా అనగా 21-4-67 వరకు టెండర్ ఫారాలు పొందవచ్చును చెక్కులు డిమాండు డ్రాఫ్టులు అంగీకరించబడవు

(సం) సి రామ్ రెడ్డి
సెక్రటరీ అండ్ స్పెషల్ ఆఫీసర్

సమన్ల నోటీసు

సిటీ సివిలు కోర్టు సబ్ జడ్జి వారి కోర్టులో-హైదరాబాదు (A P)

ఓ. ఎస్ నెం-40 ఆఫ్ 66

డా ఎ. బ్రహ్మానందము-వాది

(1) ఎ. ఎస్. మూర్తి
(2) ఎన్. కుక్కుచేశ్వరరావు
(3) శంకర్ వెంకటరంగారావ్యులు
(4) ఎన్ రాజ్-ప్రతివాదులు

TO శ్రీ శంకర్ వెంకటరంగారావ్యులు S/O రామచార్యులు హిందు. బ్రాహ్మణ వయస్సు సుమా 75 సులు. పాకీసు ఖమ్మం.

వాదిని పైనను. ఇంకా 3 ఇతర ప్రతివాదుల పయినను రు: 22 778/- లు రికవరు కొరకున్ను. రామకోటిలో మున్న నెం 3-5-4 అండ్ 5. గల ఇల్లు ఖాళీచేసి. స్వాధీనం చేయుటకున్ను దావా చేసి నీ పేర సమన్లు పంపివారు పదరు సమసులు తీసికొనక తప్పించుకొనుచున్నందున. కోర్టు వారు. 20-4-67 ఆఖరు సారిగా వాయిదా చేసి యున్నారు. కాన 3వ ప్రతివాది అయిన మీరు అదినం ఉదయం 11-00 గంటలకు స్వయంగా హాజరయిగాని లేక వకీలు ద్వారా కాని అక్షేపణ తెలుపుకొనవలయును. లేని యెడల ఎక్సు పార్టీ డిక్రీ కన్నిబడును.

కోర్టు ఆదేశానుసారం
ఎ. అనంత రెడ్డి
వాది తరపు అడ్వొకేటు
(R-4214)

ఉపర-హైదరాబాద్
రామా-కిస్-కొత్తగూడెం
ప్రభాత్-నిజామాబాద్
రోజ్-సికింద్రాబాద్
అశోక్-నిజామాబాద్.
ఆటలు 2-30 6-00 9-30

ప్రస్తుతానికి మంత్రివర్గ విస్తరణ ప్రసక్తిలేదని ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 11

ఇటీవలనే విస్తరించబడిన తన మంత్రి వర్గాన్ని ప్రస్తుతానికి శాఖల పునర్నిర్మాణం ప్రసక్తి లేదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ప్రకటించారు.

ముగురు తిరుగుబాటు కాంగ్రెస్ శాసనసభ్యులు సంయుక్తంగా చేసిన ప్రకటన గురించి ఆయన అభిప్రాయం అడుగగా. కాంగ్రెస్ సంస్థను పునరుజ్జీవింప చేయడానికై వారు నిరాపేక్షకంగా నిస్వార్థంగా సహకరిస్తామని చెప్పడం తనకు హర్షం కలిగించిందని ఆయన అన్నారు

మంత్రి పదవులు కావాలని వారు కోరుతున్నారని నేను అనుకోవడం లేదు. నేను అందరి నుండి ప్రతి శాఖల నుండి కూడా సహకారాన్ని అర్థిస్తాను పరిపాలనా నిర్వహణకు ఇది అవసరం అని ఆయన చెప్పారు

మంత్రివర్గానికి తిరుగుబాటు వర్గం నుండి చేసుకొన్న ఎ.పిక ఆ వర్గానికి సంతృప్తికరంగా లేదని ఒక విలేకరి పేర్కొనగా "సంతృప్తి అనేది వ్యక్తిగత విషయం. ఒకరికి సంతృప్తికరంగా ఉన్న విషయం మరొకరికి అసంతృప్తికరంగా ఉండవచ్చు" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

నిర్విరామ నృత్యంలో ప్రపంచరికార్డు స్థాపించిన గోపీకృష్ణ

బొంబాయి. ఏప్రిల్ 11 (యు ఎన్ ఐ)

నృత్య సమ్రాట్ గోపీకృష్ణ నిన్న రాత్రి ఇక్కడ పట్కార్ హాలులో 9 గంటల 13 నిముషాలపాటు నిర్విరామంగా నృత్యంచేసి ప్రపంచ రికార్డు నెలకొల్పారు.

నృత్యాన్ని ఇంకా కొనసాగించాలనే ఆయన అనుకున్నారు అయితే ఆయన తల్లి అభ్యర్థనపై అంతటితో నృత్యం ముగించారు.

9 గంటలపేపు నిర్విరామంగా నృత్యం చేసిన తరువాత కూడా ఆయన ఉత్సాహంతో హుషారుగా ఉన్నారు.

ఆయన నృత్యం ముగించగానే ప్రేక్షకులు పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేశారు రాష్ట్ర మంత్రి శ్రీ ఎం. అవైరాలే. సినీతారలు నర్గిస్. మాలాసిన్హా ఆయనను పుష్పమాలలతో సత్కరించారు.

పభేదాలు విస్మరించి సంఘటితం కావడం అవసరం

ఐ ఎన్ టి యు. సి వర్గాలకు జె. వి. విజ్ఞప్తి

హైదరాబాదు ఏప్రిల్ 11 (ఎ ఎన్. ఎస్)

రాష్ట్రీ ఐ. ఎన్ టి. యు. సి లోని యిరువర్గాలు విభేదాలను విస్మరించి సంఘటితం కావడం అవసరమ నీ ఏవైనా వివాదాలు ఉంటే వాటిని పరిష్కరించే బాధ్యతను నాయకులకు వదలాలని రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ జె వి నరసింగరావు ఐ ఎన్. టి యు సి. అనుబంధ సంస్థలసభ్యులకు సూచించారు.

నిన్న ఇక్కడ ఉస్మానియా అనుకర్షితలో జరిగిన రాష్ట్ర ప్రజారోగ్య శాఖ ఉద్యోగుల సిబ్బంది సంఘం ఐ ఎన్. టి. యు సి. అనుబంధ సంస్థ 18వ వార్షిక సమావేశాన్ని రాష్ట్ర మంత్రి శ్రీ జె వి నరసింగరావు ప్రారంభిస్తూ ఈ సూచన చేశారు. సమావేశానికి రాష్ట్రంలోని వివిధ శాఖల మూల ప్రతినిధులు హాజరైనారు. ఉద్యోగులు 10 శాతం మోతుతగ్గించడానికి ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని అయిన ప్రస్తావించి ఉద్యోగులను పనిచేయడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం చేయలేదని ప్రభుత్వశాఖలలో అవసరమునకు మించిఉన్న ఉద్యోగులవిషయంలో ఈ నిర్ణయం వర్తించదన్నారు ప్రైవేటు శాఖలో పనిచేయుఉద్యోగులను ఎవరిని పనినుండి తీసివేయడం జరగదన్నారు మిగులుసిబ్బంది విషయంలోకూడా వీలైనంతవరకు వారి ఉపాధికి భంగం వాటిల్లకుండా ఉండడానికి ప్రయత్నించడం జరుగుతుందని ఆయన చెప్పారు సమావేశానికి శ్రీ నవాజ్ ఖాన్ అధ్యక్షత వహిస్తూ సిబ్బంది కోర్కెలను ప్రభుత్వం పరిష్కారానికి సత్వరచర్యలు గైకొనేటట్లు చూడవలసిందని మంత్రి విజ్ఞప్తిచేశారు దేశీయ వైద్యశాఖ ప్రతినిధి శ్రీ జి హనుమంత రెడ్డి ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ శ్రీ ఘులాం మహ్మదీ ప్రసంగిస్తూ మంత్రి శ్రీ నరసింగరావు చెప్పిన సలహాలను పాటించవలసిందని ఉద్యోగులకు విజ్ఞప్తి చేసారు.

సన్నకారు రైతులకు సర్వవిధాల సాయం చేయడం అవసరం

బ్యాంకులకు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11

సన్నకారు రైతుకు పాధ్యమైన తవరకు సహాయం చేయాలని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు బ్యాంకులకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయోత్పత్తులను పెంచడానికై కొంత నష్టాన్ని భరించడానికి కూడా అని నిర్ణయించాలని ఆయన అన్నారు

సాగర్ టాకీస్ ఎదుట పంజాబ్ నేషనల్ బ్యాంకు కొత్త కార్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ దేశంలోని భూకమతాలలో సూటికి 80-90 వరకు ఐదెకరాలకంటే తక్కువ విస్తీర్ణంగలవే నని ఈ సన్నకారు రైతులు అధికంగా పంటలు పండించడానికి వీలుగా వారికి సహాయంచేయక తప్పదని ఆయన చెప్పారు.

మనరాష్ట్రం మామూలుగా ప్రతి ఏటా 76 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పండిస్తూ వచ్చిందని ఈ సంవత్సరం పంటలో 20 లక్షల టన్నులు పండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆయన చెప్పారు అందువల్ల ఆహారావసరాల కోసం మాత్రమే కాక, పారిశ్రామికోత్పత్తులు పడిపోకుండా చూడడానికి కూడా వ్యవసాయోత్పత్తులను పెంచడం గురించి అధికంగా శ్రద్ధ వహించవలసి యున్నదని ఆయన చెప్పారు.

ఉత్పత్తులు పడిపోయిన కారణంగా అభివృద్ధిపథకాలకు నిధులను సమకూర్చడంలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు క్లిష్ట సమస్యలను ఎదుర్కొనవలసి వస్తున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

అంతకుముందు ఈ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ జి ఆర్. రామా ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

బ్యాంకు స్థానిక మేనేజర్ శ్రీ ఎస్, ఎన్, భల్లా వందన సమర్పణ చేశారు.

సుబ్బారావు, వి. వి. గిరి అభ్యర్థిత్వానికి మద్దతు

ద్వారక శంకరాచార్య ప్రకటన

బెంగుళూరు. ఏప్రిల్ 11 (యు.ఎన్.ఐ)

రాష్ట్రపతి పదవికి శ్రీ కోకోసుబ్బారావు అభ్యర్థిత్వాన్ని, ఉప రాష్ట్రపతి పదవికి శ్రీ వి.వి.గిరి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ద్వారక శారదాపీఠాధిపతి జగద్గురు శంకరాచార్య నేడొక ప్రకటన ప్రకటన చేసారు,

ప్రభుత్వ వ్యయము తగ్గింపు మార్గాలపై ఫక్రుద్దీన్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (యు ఎన్ ఐ)

పారిశ్రామిక అభివృద్ధికోసం ప్రభుత్వ వ్యయం తగ్గింపు పద్దుల తగ్గింపు ప్రైవేటు పరిశ్రమకు ప్రధాన పాత్ర-మొదలైనవి అంతగా సులభసాధ్యమైన పరిష్కారమార్గాలుకావని కేంద్రమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమద్ అన్నారు.

భారత వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య ఏర్పాటుచేసిన ఒక విందులో ప్రసంగిస్తూ ఈ వాడు ప్రతి సమస్యకూ సులభంగా సమర్థవంతమైన పరిష్కారాలు సూచించడం భ్రమపైపోయిందని కేంద్రమంత్రి అన్నారు

వ్యయం తగ్గింపు పద్దువిని యోగంపై అదుపుద్వారా సాధించాలా లేక పెట్టుబడి కోత ద్వారా సాధించాలా లేక అనుత్పాదక వ్యయం తగ్గింపు ద్వారానా అన్నది మొదట నిర్ణయించాలని ఆయన అన్నారు.

మంత్రి పానింగ్ కమిటీగా సమస్త భారతీయ పరిశ్రమలకు సంబంధించిన సమస్యలను స్వేచ్ఛావ్యాపార రంగంగ పరిష్కరించ జాలదని కూడా ఆయన అన్నారు

పైయక్షిక సామ్రాజ్యవాదపన్నులు తగ్గించాలనికోరుతూ సమాఖ్యతీర్మానం ఆమోదించింది రూపాయినిలువ తగ్గింది కాబట్టి పన్ను రేట్లు పునఃపరిశీలన వార్షిక డిపాజిట్లపథకంరద్దు అన్ని కంపెనీలకు ఒకేవిధమైన పన్నులవిధింపు పరోక్షపన్నులను క్రమబద్ధం చేయడం మొదలుగాగల అభ్యర్థనలుచేస్తూ సమాఖ్యతీర్మానాలు ఆమోదించింది.

ఫిలిమ్ నిర్మాణంపై చర్చాగోష్ఠి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 11

హైదరాబాద్ ఫిలిమ్ వాణిజ్య మండలి రజతోత్సవాల సందర్భంగా జూబ్లీహాలులో నేడు చలనచిత్ర నిర్మాణానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చాగోష్ఠి జరిగినది

రెవిన్యూమంత్రి శ్రీ వి. వి రాజు చర్చాగోష్ఠి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ సాంఘిక పరిణామం తీసుకురావడంలో చలనచిత్రాల పాత్రనుగూర్చి వివరించారు.

ఫిలిమ్ పరిశ్రమ అభివృద్ధి సంబంధించిన 18పరిశీలనా పత్రాలను సమర్పించారు

విద్యావ్యాప్తికి ప్రచారసాధనంగా చలనచిత్రాలు అనే అంశంపై శ్రీ జె వి హెచ్. వాడియా ప్రసంగించారు. శ్రీయుతులు సత్యజిత్ లోపి మోహన్ పెగల్ కె ఎ. అబ్బాసి పి ఎస్. రెడ్డి నిజయభట్ ఎ భాగేశ్వరరావు సి ఎస్. రావు హెచ్ కృష్ణన్. ఎస్. ఎల్. మెహతా శ్రీమతి రాజులు చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు.

శ్రీలహోత్ర అతిథులకు స్వాగతం చెప్పగా శ్రీ శ్యామఅయ్యంగార్ వందన సమర్పణ చేసారు.

వాణిజ్యభూమి

మద్రాస్ స్టాక్ మార్కెట్‌లో రేయాన్స్ షేర్లధర తగ్గుదల

మద్రాస్ ఏప్రిల్ 11

మద్రాస్ స్టాక్ మార్కెటులో తన వారం వ్యాపారం నేడుచురుకుగా ప్రారంభమై ధోరణి క్రమబద్ధంలేకుండాసాగింది

దక్కన్ సుగర్స్ వాటాల ధర 5 పైసలు పెరిగింది

పాటిగ్స్‌లో బూ మో ం రెయ్స్ వాటాలధర ఒక్క పైసామాత్రంపెరగగా రాయల్ సీమ కార్బన్ వాటాలధర 50 పైసలు తగ్గింది

కెమికల్స్‌లో వ్యాపారం నిరుత్సాహంగా జరుగుతుంది

రేయాన్స్‌లో సౌత్ ఇండియా విస్కోజ్ వాటాలధర 2-00 తగ్గగా తిరువాన్కూరు రేయాన్స్ వాటాలధర 15 పైసలు తగ్గింది

మిశ్రమ బాణిలో అల్యూమినియమ్ ఇండస్ట్రీస్, ఇండియా సిమెంట్సు వాటాలలో కొద్దిపాటి ముగింపుధరవద్దనే బేరాలు జరిగాయి దాల్మియా సిమెంట్సు వాటాలధర 15 పైసలు తగ్గగా మెట్టూరు కెమికల్స్ వాటాలధర 2 పైసలు మాత్రం పెరిగింది

నగరస్టాక్ మార్కెట్

హైదరాబాద్ ఏప్రిల్ 11

హైదరాబాదు స్టాక్ మార్కెట్‌లో నేడు ప్రారంభమైన ఈ వారం వ్యాపారంలో కూడా క్రిందటి వారంలోని మందకొడి ధోరణి కొనసాగి బేరాలు ఏమీ జరగక అన్ని కంపెనీల వాటాల ధరలు క్రిందటివారపు ధరలస్థాయిలోనే ఉన్నాయి.

నగర మార్కెట్

హైదరాబాద్, ఏప్రిల్ 11

రెడీ ధరలు:-

ఆముదాలు	141-00
ఆముదం	81-00
వేరుసెనగ	170-00
వేరుసెనగనూనె	45-00
వేరుసెనగ పిట్టు	48-00

బొంబాయి మార్కెట్

మంగళవారం, 11-4-1967

వెండిరెడి	361-10
లవంగాలు	350-00
మిరియాలు	200-00
పాదరసము	7150-00
పుదీన	115-00
కర్పూరం	27-00

నూనెగింజలు రెడీ

వేరుసెనగ పెద్దవి	104-00
నిజాం	106-00
కోరమాండల్ రెడి	110-00
వేరుసెనగ మూడు	45-75
అవిసె చిన్నవి	90-00
అవిసె పెద్దవి రెడి	95-00
అవిసెనూనె రెడి	43-00
ఆముదాలు (మద్రాసి	70-50
ఆముదాలు పెద్దవి	69-50
ఆముదము మొదటి	35-00
ఆముదము రెండవ	31-00

త్వరగాపండే పైర్లు వేయాలన రైతులకు ఆహారమంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ. ఏప్రిల్ 11 (పి టి ఐ)

రాబోయేనెలల తరువాతవస్తున్నకాలంలో పంటలకు వచ్చే పైరులు వేయవలసిన దిగా కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్. రైతులకు విజ్ఞప్తి చేశారు.

ఆహార రంగంలో చిక్కులను ఎదుర్కోవడానికై ఆగస్టు నెలలోగా అనేక వేల టన్నుల ఆహార ధాన్యాలు సేకరించవలసి ఉన్నదని శ్రీజగజీవన్ రామ్ అన్నారు. రైతులనుద్దేశించి రేడియోలో ప్రసంగిస్తూ అందుబాటులో ఉన్నభూమి నంతా పంటలకు వినియోగించాలని అన్నారు.

ప్రధాన రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగక తప్పదు

లయన్స్‌క్లబ్ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 11

ఆర్థికంగా దేశం అతి క్లిష్టదశలో ఉన్నప్పటికీ ముఖ్యరంగాలలోని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగవలసిందే నని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి సాయంకాలం ఇక్కడ అన్నారు.

పరిశ్రమలవంటి ప్రధాన రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేస్తే దేశానికి తీవ్రనష్టం కలిగించిన వారమ కాగలమని ఆయన అన్నారు.

దక్షిణహైదరాబాద్ లయన్స్‌క్లబ్ హోటల్ ద్వారకలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ. ప్రధానావసర విషయాలను తగువిధంగా పర్దుబాటు చేసుకోవడం దుబారావ్యయాన్ని పూర్తిగా మానుకోవడం నేటి పరిస్థితులలో ముఖ్యకర్తవ్యాలని ఆయన అన్నారు

లయన్స్‌క్లబ్. రోటరీక్లబ్‌ల వంటి ప్రజాసంస్థలు సమాజానికి చేస్తున్న సేవను ఆయన ప్రశంసించారు

క్లబ్ అధ్యక్షుడు శ్రీ బంకట్ లాల్ మాన్‌ధని ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ కె.పి ఎస్ సాలమన్ వందన సమర్పణ చేశారు

హోటల్ ద్వారక పక్షాన శ్రీ సీతారామారావు ముఖ్యమంత్రిని పుష్పమాలాంకృతుడని చేశారు.

మంత్రి భగత్ ఇంటివద్ద కార్మిక నాయకుల నిరాహార దీక్ష

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (యు.ఎన్ ఐ)

కాన్పూర్‌లోని హిందూస్తాన్ ఎయిరో నాటిక్స్ లిమిటెడ్ కార్మికుల కొర్కెలసాధనకై సంయుక్త ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్. ఎన్. రాయ్ ప్రచార విభాగ కార్యదర్శి శ్రీ డి. డి సింగ్ నేటి ఉదయం రక్షణశాఖ స్టేట్ మంత్రి శ్రీ భగత్‌సింగ్ నివాస భవనం వద్ద నిరాహార దీక్ష ప్రారంభించారు.

ఉద్యోగాలనుండి తొలగించిన కార్మిక నాయకులను తిరిగి పనిలో చేర్చుకోవాలనికూడా వారు కోరారు

ఆ సంస్థకు చెందిన సుమారు 4 వేల మంది కార్మికులుకూడా నిరాహార దీక్ష ఆరంభిస్తారని రక్షణ శాఖ విభాగాల సిబ్బంది సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. యం. పోద్దార్ ఒక ప్రకటన చేసారు.

ముఖ్యమంత్రులచర్చపై రాజ్యసభలో ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (యు ఎన్ ఐ)

ఆహార సమస్యను జాతీయ దృక్పథంగా గుర్తించి వాస్తవిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చలు సాగాయని కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగజీవన్ రామ్ చెప్పారు

ముఖ్యమంత్రులసమావేశంపై నేడు రాజ్యసభలో ప్రకటనచేస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ఆహార ధాన్యాల సరఫరా సేకరణ నిరాటంకమొదలైన వివరాలపై ముఖ్యమంత్రుల సమావేశం గైకొన్న నిర్ణయాలను ఆయన వివరించారు.

వివాహవయః పరిమితి పెంచే యోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (యు ఎన్ ఐ)

వివాహ వయః పరిమితిని 16 సంవత్సరాల నుండి 20 సంవత్సరాలకు పెంచే ప్రతిపాదనను గూర్చి కేంద్ర న్యాయశాఖ పరిశీలిస్తున్నదని ఆరోగ్యశాఖా మంత్రి డాక్టర్ చందా శేఖర్ చెప్పారు

అనాథా పెరుగుదలను అరికట్టడానికి ప్రభుత్వం. సమ సోదరులు తిప్పగా కృషిచేయాలని ఆయన అన్నారు.

కుటుంబనియంత్రణ కార్యక్రమాల ప్రచార పరిశోధనా శిబిరానికి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ చంద్ర శేఖర్ పైవిధంగా అన్నారు.

హెడన్‌సా

మూల వ్యాధులకు.
ప్రతి చోట దొరకును

అంజలి
జనరల్ బజార్, సికింద్రాబాద్
ఫోన్: 74315
రోజూ ఉదయం 10-30 ఆట
హామ్‌సబ్ ఉస్తాద్ హై
కిషోర్ కుమార్, అమిత్ సేన్
ముక్తార్, దారాసింగ్
రేట్లు: 0-50, 1-00, 1-40, 1-80

హుమాయూన్‌నగర్, (విజయనగర్ కాలనీ సమీపమున)
ప్లాట్ల అమ్మకం
297 చ. గజము కొలతగల రెండు ప్లాట్లు
స్వయంగా సంప్రదించండి:
సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్
3-6-148/1. హుమాయత్‌నగర్,
హైదరాబాద్ - ఆం. ప్ర.
(SKP)

మీకు కావలసినది పొందండి
1000 రూపాయల బహుమానం

మీరు ఇప్పుడు నిరుత్సాహ పడవలసిన పనిలేదు గ్రహణ సమయంలోనూ పవిత్రమైన క్షణాలలోనూ శుద్ధిచేయబడినది. ఆకర్షణీయమైన ఈ అంగుళీయాన్ని మీ వేలుకి ధరిస్తే ఎంతటి కఠినహృదయుడైనా లేక కఠినాత్మురాలైనా వేరుపడితే వారు మీ వశులైపోతారు. దానిని ఎంత ప్రస్తుతించినా మార్యుని ముందు దివిటీ వంటిదే. మీరు ఎవరిని కోరినా వారే అతడు. ఆమె ఎంతదూరాన ఉన్నా శత్రుత్వ కాఠిన్యాలనుండి ప్రకాశితులై మీ అభీష్టాలను శిరసావహించడానికి మీ పాదాలపద్దవచ్చి వాల్తారు మీరు హృదయంలో ఎంచుకున్న జాలుడు/జాలితో సంబంధం నిశ్చయమవుతుంది. వివాహమవుతుంది. విడ్డలు లేని వారికి సంతానం కలుగుతుంది. పోయిన వారితో సంభాషించే శక్తి సమకూరుతుంది. మీ పూర్వీకులు దాచిన నిధులు తెలుస్తాయి. లాటరీ స్పెక్యులేషన్ దావా జూదం పరీక్షలలో విజయం సిద్ధిస్తుంది వ్యాపారంలో నూటికి నూరుపాళ్ళు లాభం చేకూరుతుంది. చెడు నక్షత్రాలు శాశ్వతంగా మిమ్ము విడిపోతాయి అదృష్టం మిమ్ము వరిస్తుంది. మీ జీవితం సుఖశాంతి సౌభాగ్యాలతో నిండిస్తుంది. వశీకరణ అంగుళీయం రూ.లు 1/94. స్పెషల్ 3 రూపాయలు. స్పెషల్ పవర్ ఫుల్ 3 రూపాయల 94 పైసలు 24 గంటలలోగా పనిచేయడం గ్యారంటీ.

సూర్యుడు తూర్పున కాక పశ్చిమాన ఉదయించి వచ్చేమో కానీ ఈ అంగుళీయ ప్రభావం మాత్రం వమ్ముకాదు ఆశించినఫలితం కనిపించకపోతే ధర వాపసు గ్యారంటీ అది నిమ్నశ్రేయోజనమైనదని రుజువు చేసిన వారికి వేయి రూపాయలు,

PRINCIPAL, SHINING MESMERISM HOUSE (ABS)
P.B. 87. JULLUNDUR CITY.

అత్యుత్తమమైనది తీసుకోండి...
సిల్వర్ ఎక్స్‌డ్
బ్యాటరీ తీసుకోండి

మిగతావి ఆగిపోయిన తరువాత కూడా అవి పనిచేస్తూనే ఉంటాయి

మీ స్థానిక ఏజంటు:
ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు
బ్రాంచిలు: బెంగుళూరు, కోయంబత్తూరు, సికింద్రాబాదు
EBSC-43 TE

34 సం"ల అనుభవం.
అనేకవేలమందికి బాగుచేసినాము
వరిబీజము (బుడ్డ) బోదబుడ్డ వ్యాధులకు
ఆపరేషన్ లేకుండా బాగు చేయబడును
వివరములకు:
రే అండ్ కా రిజిస్టర్డు
ఆసుపత్రి నయాబస్‌డిపో వద్ద
దౌలతుడా. హైదరాబాదు. ఫోను: 42870.
KLS.

అత్యుత్తమ రకాల చీరెలు



వివాహములకు క్రొత్త సరుకులు
నీలకంఠం నర్సములు
బట్టల దుకాణం
సుల్తాన్ బజారు. హైద్రాబాద్.
(A.A.)

11వ సంయుక్త వారం

నగరంలో ఉన్న ఉత్తమ పౌరాణిక చిత్రం

* సతీసుమతి *

సాగర్-హైదరాబాద్

రోజూ 3 ఆటలు : 2-30, 6-00, 9-30

వాణీ రిలీజ్

11వ సంయుక్త వారం!



నిర్మాత: యు. విశ్వేశ్వరరావు — దర్శకత్వం: సి.ఎస్. రావు — సంగీతం: కె.వి.మహదేవన్

తారా: ఎన్. టి. రామారావు, కాంతారావు, సావిత్రి, దేవిక, రాజనాల, వాణిశ్రీ, పద్మనాభం, రమణారెడ్డి, ఎల్. విజయలక్ష్మి, ధూళిపాళ

ప్రభాత్ హైదరాబాద్ — అంజలి సికిందరాబాద్ — శ్రీనివాస్ ఖమ్మం

రోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

మరియు

మోహన్-నిజామాబాద్ — లక్ష్మి-వరంగల్

వాణీ రిలీజ్

అమెరికా దాడులు ఏరమిస్తేకాని శాంతి అవకాశం శూన్యం

వియత్నామ్‌పై ఉథాంట్ అభిప్రాయం: సమితి కార్యదర్శి నిర్విరామకృషికి ప్రధానిఇందిరజోహార్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (పిటిఐ)

ఉత్తర వియత్నామ్ మీద అమెరికా బాంబుదాడులకు స్వస్తి పలికితే శాంతిస్థాపనకోసం కొత్తగా ప్రయత్నాలు జరుగుతాయని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ గత రాత్రి ఇక్కడ చెప్పారు.

సమస్యకు పరిష్కారమార్గం అన్వేషించాలనే సంకల్పకుదితోసంప్రతి పులు జరగడానికి ముందుగా ఉత్తర వియత్నామ్‌పై దాడుల విరమణ అత్యావశ్యకమని ఆయన స్పష్టీకరించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి గత రాత్రి తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందు సమావేశంలో ఉథాంట్‌పై విరంగా చెప్పారు.

"అస్పష్టవిరోధులైన వియత్నామ్ ప్రజలు" శాంతియుత పరిస్థితుల మధ్య జీవించే అవకాశం కల్పించడంలో నిర్విరామకృషిజరుపుతున్నారని ఉథాంట్‌కు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జోహార్లు అర్పించారు.

శాంతిస్థాపనకు ప్రయత్నాలను కొనసాగడం, సమిష్టికృషి చేయడం నిరామారో మార్గం ఏదీ లేదు.

ఈ సందర్భంలో మీరు నిర్వహిస్తున్న పాత్రముఖ్యమైనది. మీరు ఎగరు చూపిన్న సత్ఫలితాలకు దారితీయగలదని మేము ఆశిస్తున్నాము అని శ్రీమతి గాంధి అన్నారు.

వియత్నామ్ పోరాటం ప్రపంచ చరిత్రలో అత్యంత అమానుషమైన యుద్ధాలలో ఒకటని ఉథాంట్ అభివర్ణించారు. అసలు ఇక్కడ ఆయుధాలు ఏమి టో స్పష్టంగా కన్పించనప్పటికి వియత్నామ్ పోరాటానికి పరిష్కార మార్గం సులభం కాగలదని అయిన చెప్పాను ఇందులో రెండు ఆశయాలు కలిసి ఉన్నాయని నా అభిప్రాయం ఒకటి స్వాతంత్ర్య పరిరక్షణ రెండవది జాతిస్వయం. 1954 వ సంవత్సర జనీవా ఒప్పందంపై సంతకాలుచేసిన వారందరూ ఈ రెండు ఆశయాలను ఒప్పుకున్నట్లయితే, పరిష్కార మార్గం సులభ సాధ్యం కాగలదని నా అభిప్రాయం అని ఉథాంట్ చెప్పారు.

అణ్వస్త్ర నిరాయుధీకరణ

అణ్వస్త్ర నిరాయుధీకరణ. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక సమస్యలను కూడా ఉథాంట్ ప్రస్తావించి అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని కుదుర్చుకొనడంలో యదార్థాన్ని, అంతర్జాతీయ పరిస్థితిని, ప్రస్తుత అణ్వస్త్రాలలేని చిన్న దేశాల భద్రతా సమస్యలను దృష్టిలో ఉంచుకొనడం అత్యావశ్యకమని చెప్పడం ద్వారా ప్రధాని శ్రీమతి గాంధీ అభిప్రాయాలతో ఏకీభవించారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని రూపొందించడంలో, చిన్న పెద్ద అనే తేడా లేకుండా సమస్త దేశాల భయాందోళనలను దృష్టిలో ఉంచుకోవడం అవసరమనీ, ముఖ్యంగా అణ్వస్త్ర నిరాయుధీకరణతోపాటు సమగ్ర నిరాయుధీకరణ ఆశయసాధనకు ఈ ఒప్పందం దోహదకారిగా ఉండాలని శ్రీమతి గాంధి ఆశతకు ముందు తమ ప్రసంగంలో చెప్పారు.

అణ్వస్త్రాల వ్యాప్తికి మేము వ్యతిరేకం. జనీవా నిరాయుధీకరణ మహాసభ చర్చల ఫలితంగా సమిష్టి సూత్రాలకు అనుగుణంగా అంగీకార యోగ్యమైన ఒప్పందం రూపొంద గలదని ఆశిస్తున్నాము అని శ్రీమతి గాంధి అన్నారు.

రాష్ట్రపతితో సమావేశం

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌తో అర్ధగంటసేపు సమావేశమైనారు.

ఆతర్వాత విదేశాంగ మంత్రి శ్రీ ఎం.సి.చాగ్లా ఉథాంట్ గౌరవార్థం ఏర్పాటు చేసారు.

ఉథాంట్ నిన్న విమానంలో ఢిల్లీకి వచ్చినపుడు సైనిక విమానాశ్రయంలో శ్రీ చాగ్లా కొద్దిసేపు ప్రముఖులు దౌత్యప్రతినిధులు అయారుకు స్వాగతం చెప్పారు.

విమానాశ్రయంలోను విమానాశ్రయం నుండి రాష్ట్రపతిభవన్‌కు వెళ్ళే దారి పొడవునా ప్రజలు జనసమూహాలు ఐక్యరాజ్యసమితి పతాకాలను ఊపుతూ కేరింతలు కొట్టారు.

కృష్ణమీనన్‌కు కాంగ్రెసేతర ముఖ్యమంత్రుల ప్రచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (పిటిఐ)

ఈనెల 25 వ తేదీ మొదలు పార్లమెంట్ సభ్యులకు జరగనున్న ఉపఎన్నికలలో శ్రీ వి. కె. కృష్ణమీనన్‌కు ప్రచారం చేయడానికై యు.పి. ముఖ్యమంత్రి చరణ్ సింగ్, పంజాబు ముఖ్యమంత్రి ఎ. యస్. అజ్జాదులే, కేరళ ముఖ్యమంత్రి నంబూద్రిపాద్, బీహార్ ముఖ్యమంత్రి మహామాయాప్రసాద్ సిన్హా, హర్యానా ముఖ్యమంత్రి రావు బిరేంద్ర సింగ్, పశ్చిమ బంగ ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్ సింగ్ వస్తారు.

స్పుత్నిక్ ద్వారా వాతావరణం సమాచార సేకరణ

మాస్కో, ఏప్రిల్ 11 రాయిటర్

అరువారాల క్రితం అంతరిక్షంలోకి సోవియట్ రష్యా ప్రయోగించిన కాస్మోస్-144 ఉపగ్రహం భూమి ఉపరితలంపై గల వాతావరణాన్ని గురించి ప్రసారంచేసిన సమాచారం ఆధారంగా భూమిపై గల వాతావరణాన్ని సూచించే పటములను కొత్తగా రూపొందిస్తున్నారు.

11 రోజుల కిత్రం హిందూమహాసముద్రం మీదుగా ప్రయాణంచేసిన రెండు తుపానులను గురించిన సమాచారాన్ని కూడా ఈ ఉపగ్రహంలోగల కెమెరాలు పంపించి ప్రసారం చేసినవని టాస్ ప్రకటించింది.

నగరంలో నేడు

మంగళవారం మహిళా సమాజంలో సాయంత్రం 7 గంటల నుండి 8 గంటల వరకు శ్రీమతి నూర్ జహాన్ బాబా పురాణ కాలక్షేపం. ఈరోజు 12వ తేదీ వరకు ఈ కార్యక్రమం ప్రతిరోజూ జరుగుతుంది.

కొత్త రాజకీయపార్టీ ఏర్పాటుపై చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (పిటిఐ)

కాంగ్రెసేతర ముఖ్యమంత్రులు, కాంగ్రెసేతర పార్టీలకు చెందిన ఇద్దరు సమావేశమై దేశవ్యాప్తమైన రాజకీయ పార్టీని స్థాపించడానికి అవకాశాలను గురించి చర్చించారు.

యు.పి. ముఖ్యమంత్రి చరణ్ సింగ్, బెంగాల్ ముఖ్యమంత్రి అజయ్ ముఖర్జీ, బీహార్ ముఖ్యమంత్రి మహామాయాప్రసాద్ సిన్హా, హర్యానా ముఖ్యమంత్రి రావు బిరేంద్ర సింగ్, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్ సింగ్ బోలాయి వస్తారు.

కాంగ్రెసేతర పార్టీలకు చెందిన ఇద్దరు అధ్యక్షులు అజయ్ ముఖర్జీ, మహామాయాప్రసాద్ సిన్హా, హర్యానా ముఖ్యమంత్రి రావు బిరేంద్ర సింగ్, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్ సింగ్ బోలాయి వస్తారు.

కాంగ్రెసేతర పార్టీలకు చెందిన ఇద్దరు అధ్యక్షులు అజయ్ ముఖర్జీ, మహామాయాప్రసాద్ సిన్హా, హర్యానా ముఖ్యమంత్రి రావు బిరేంద్ర సింగ్, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్ సింగ్ బోలాయి వస్తారు.

ది సి గరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండర్ నోటీస్

రామగుండం కాలరీస్ గోదావరిఖని లో లారీల ద్వారా బొగ్గు రవాణా చేయుటకు అర్హతగల లారీ యజమానులు కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పి. ఓ. కొత్తగూడెం కాలరీస్ ఖమ్మం జిల్లా నిబంధనలు తెలుపగ కోరబడుచున్నవి

రామగుండం లో గోదావరిఖని వె 7 — మార్గము

ఇనక్లయిన్ నుండి పి ఎస్ పి వరకు — 8 కి మీ దూరము

టెండర్ ఫారములు కాపీలు మొదలగునవి రు: 10/- చెల్లించి పొందగలరు చేయబడవు) వైట్ అడవ ప్రకారం కాలరీ మేనేజర్ నుండి పొందగలరు

పై అడ్రసు ప్రకారం కాలరీ మేనేజర్ కు 24-4-67 లోపు తెలియజేయవలెను.

జనరల్ మేనేజర్

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,

పి. ఓ. కొత్తగూడెం కాలరీస్

జిల్లా ఖమ్మం ఆంధ్రప్రదేశ్

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

టెండర్ నోటీస్

చుడీబజార్ లోని డైరెక్టర్ స్టోర్ అండ్ వర్క్షాపులో దిగువ పనుల సరఫరా చేయుటకు 21-4-67 వరకు దిగువ వంతకంచేసిన వారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ పత్తర్ గట్టీలో రు 2/- చెల్లించి చలాన్ పంపిన తర్వాత డైరెక్టర్ డివిజన్ కార్యాలయం నుండి 13-4-67 నుండి ఆఫీసు వేళలలో టెండర్ ఫారములు పొందవచ్చును.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ పత్తర్ గట్టీ బ్రాంచిలో ధరావతు సైకరు: 450/-చెల్లించి చలాన్ టెండరువెంట జతపరచవలెను. ఏ కారణము చూపక ఏ టెండరయిన లేక అన్ని టెండరు అంగీకరించుట లేక నిరాకరించుటకు స్థాయీ సంఘానికి హక్కుగలదు.

1. వేరుశనగ నూనె 2,000 కిలో గ్రాముల.
2. లైఫ్ బాయ్ సబ్బులు 40 గ్రోసులు.
3. 54" వెడల్పు దన్ గరిక్లాత్-800 మీటర్లు.

పైన పేర్కొన్న 1 నుండి 3 అంశములు అట్టి సమూహాలతోనవో పేర్కొనవలెను.

(కె. ఎస్. వెంకటాచార్)

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,

డైరెక్టర్ డివిజన్, ఎమ్.సి హెచ్,

బారుషా, హైద్రాబాద్-ఆ.ప్ర.

ముగ్ధులను చేసే మనోహరత్వం గలది...
చల్లని గాలి నిచ్చే చలనం గలది...



అందం, ఆకర్షణీయత... నాజూకు తనం గలది-రాలీఫాన్! ఏ వైపు నుండి చూచినా ప్రత్యేకమైన అందంతో వుంటుంది. పట్టుకు తెయ్యకుండా, మీ గదినంతటినీ చల్లగా వుంచుతూ, గాలివిస్తూ మనోహరంగా తిరుగుతుంది. బరువు బహు తక్కువ... చూడ్డానికి ఏ వైపునైనా తిప్పకోవచ్చు. పెద్దవి హ్యాండిల్ గలది. అత్యంత ఆకర్షణీయమైన, ఆధునిక డిజైన్ గల రాలీఫాన్‌ను మీకు నచ్చిన-నీలం, ఆకుపచ్చ, బంగారు, నీట్ రంగులలో తీసుకోండి.

చల్లని, హాయికరమైన గాలి కొరకు రాలీఫాన్

రాలీఫాన్

రాలీ గ్రూప్ యొక్క ఉత్పత్తి



రాలీఫాన్ శ్రేణిలో సీలింగ్, పెడస్టల్, వాల్-మౌంటెడ్ మరియు ఎక్స్‌హాస్ట్ ఫాన్‌లు వున్నాయి.

రాలీఫాన్‌ను గురించి ఉచితమైన ఆకర్షకమగు రంగు పత్రముల కొరకు ఈ కూపనును నింపి పోస్ట్ ద్వారా రాలీస్ ఇండియా లిమిటెడ్, 21, శేషాద్రి స్ట్రీట్, బొంబాయి-1కు పంపండి.

పేరు _____

అడ్రెస్ _____

నిర్మాణలోపములకు ప్రతి రాలీఫాన్‌కు 2-సంవత్సరముల గ్యారంటీ ఇవ్వబడుతుందని జ్ఞాపకముంచుకోండి.

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు

బెల్జా ఎంటర్‌ప్రైజెస్, 141, దుర్గాభవన్, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్

ఆమోదిత డీలర్లు

సికిందరాబాద్: వీయస్‌కే అండ్ కంపెనీ ఫ్యూర్నిషింగ్ కంపెనీ ప్రదీప్ ఎలక్ట్రికల్ వర్క్స్ రేడియో ఆటోమోటివ్ ఇంజనీరింగ్ కంపెనీ రాష్ట్రపతిరోడ్.

హైదరాబాద్: దక్కన్ ఎలక్ట్రికల్ స్టోర్ నారాయణ రేడియోస్ బ్యాంక్ వీధి రామ్ ఎలక్ట్రికల్ వర్క్స్ కె.పి.ఎస్. రోడ్ హైదరాబాద్ రేడియో హౌస్ ఆబిడ్ రోడ్ గిరి కమ్యూనియల్ వర్క్స్ పత్తర్‌గట్టీ స్టేషనుమరియు మీ సమీపమునగల ఎలక్ట్రికల్ డీలర్స్‌ను కూడా అడగండి.

నేడే చూడండి! — నేడే చూడండి!!

భరణీ పిక్చర్స్

గృహలక్ష్మి

హాస్యరస ప్రధాన సాంఘిక చిత్రం!

నిర్మాత, దర్శకుడు రామకృష్ణ

నవయుగ

EVI RAMANA

దీపక్ హైద్రాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్ — శ్రీనివాస్ వరంగల్ — పిక్చర్ పాలెస్ నిజామాబాద్

రోజు 3 ఆటలు 2-45, 6-15, 9-30

అడ్వాన్స్ బుకింగ్

దీపక్-హైద్రాబాద్: రెండు ఉన్నత తరగతులకు 11.00 నుండి 1.00 వరకు

రాజేశ్వర్-సికింద్రాబాద్: అటల సమయాలలో కలదు.

GOODYEAR

ట్రక్ టైర్లపై ఖర్చులను మిగల్చడం ఎలా



గుడ్‌ఇయర్ 3T కార్డ్ టైర్లనే అమర్చుకోండి



టైర్లు పేలిపోతాయనే సమస్యే వుండదు



కారణం: 3T కార్డ్ ఉక్కుకంటే దృఢమైనది



ఎన్నోసార్లు దీనిని రీట్రెడ్లు చేసుకోవచ్చును



ఎంతో డబ్బు మిగుల్చుకోవచ్చును

నిశ్చింతగా గుడ్‌ఇయర్ వాడండి!

ట్రాక్షన్ హై-మైలేజ్

GOODYEAR

ప్రపంచంలోనికెల్లా పెద్ద టైర్ మరియు రబ్బర్ కంపెనీ-భారతదేశంలో 1922వ సం॥ నుండి సేవలందిస్తున్నది

Printed by K. R. Ramabhiram at the Proprietors of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal (M.E.) Editor: Gora Sastry.